

శబ్ద కాలుష్యం వెలువడె వాహనాలను సీజ్ చేస్తాం : ఎస్పీ

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ పట్టణంలో సైలెన్సర్ మార్చి శబ్ద కాలుష్యానికి కారణం అవుతున్న వాహనాలను సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ట్రాఫిక్ ఉల్లంఘన లో భాగంగా ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్స్ మార్పిడి చేసి టౌన్ లో అజాగ్రత్తగా నడుపుతూ శబ్దాలు చేసుకుంటూ పాదాచారులకు దగ్గరగా వెళుతు భయాందోళనకు గురించేస్తున్న, వాహనాలను గుర్తించి సీజ్ చేసి కేసులు నమోదు చేశామని తెలిపారు. 1టౌన్ పిఎస్ ఒకటి మరియు 2 టౌన్ పిఎస్ నందు 2 కేసు లు నమోదు చేసినట్లు వారు తెలిపారు. టౌన్ నందు డ్రంక్ డ్రైవ్ నిర్వహించగా 11 మందిని గుర్తించి ఎక్సైజ్ కోర్ట్ నందు హాజరు పరచగా 9 గురికి నగదు ఫైన్ విధించగా ఇద్దరికి 5 రోజుల జైలు శిక్ష మరియు 2500/- ఫైన్ వేసి జైలుకి పంపడం జరిగిందన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన చేసిన వారికీ కఠినంగా చర్యలు తీసుకుంటాం అని మరియు శిక్షలు కూడా పడుతాయని చెప్పారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 12 జనవరి 2023



పనుల్లేక కూలీల పస్తులు

- యాంత్రీకరణతో ముప్పు
- కూలి పోతేనే... కుండలోకి గింజలు
- ఏడాది కాలంగా ఉపాధి లేక తిప్పలు
- యాంత్రీకరణ ముప్పుతో బతుకులు దుర్భరం
- రోజు కూలీ కోసం 50 కిలోమీటర్లు ఆటోపై ప్రయాణం
- పత్తి మిర్చి పనులు తర్వాత వలసలు తప్పవు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వ్యవసాయ పనులకు పోదామంటే యంత్రీకరణతో కూలీ పనులు లేకుండా పోయాయి. 50 కిలోమీటర్లు పోయి మిర్చి పత్తి పనులకు కూలీ పనులు చేస్తున్నాం.ఖరీఫ్ పనులు పూర్తికాగానే బతుకు దెరువు కోసం పట్నం పోతామని కూలీలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఉండే వ్యవసాయ పనులకు కూలీలు వచ్చి పనులు చేస్తున్న కూలీలు ఆటోలో వచ్చి పోతుంటారు. వృద్దులు , బడికి పోయే బాలబాలికలు సైతం వ్యవసాయ పనులకు వెల్తున్నారు. ప్రతి రోజు ఆటోలో వచ్చి ఆటోలనే వెల్తుంటారు.

ఉపాధి పనులేదు..

ఉమ్మడి జిల్లాలో ఉపాధి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ముఖ్యంగా నర్సరి పనులు జరుగుతున్నాయి. గ్రామానికి 5మందికే నర్సరీలలో పనులు కల్పిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 12 లక్షల మందికి ఉపాధికార్డులున్నాయి. వీరంతా ప్రతి రోజు కూలీ పనుల కోసం ఎదురుచూస్తుంటారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నా... నేటికి పనులను గుర్తించలేదు.

రెక్కాడితే గాని డొక్కనిండని వీరు. జిల్లాలో ఉపాధి పనులు లేక పోవడంతో వీరు పస్తులు ఉంటూ జీవనం సాగిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బతుకు దుర్భరంగా మారింది. కోడేరు,గోపాల్‌పేట వనపర్తి, పెబ్బేరు మండలాలే కాదు నాగర్‌కర్నూల్ జిల్లా ఆత్మకూరుతో పాటు అనేక ప్రాంతాల నుంచి కూలీలు పొట్టకూటి కోసం ఉమ్మడి జిల్లాకు వస్తుంటారు.

యాంత్రీకరణ ముప్పు

వ్యవసాయంతో పాటు అనేక నిర్మాణ పనుల్లో సైతం యంత్రాల ఉపయోగం పెరిగింది. వరి కోయాలన్నా... నూర్పాలన్నా..యంత్రాల ద్వారానే చేస్తున్నారు. సాగులో విత్తనం వేసింది మొదలు కొని పంట చేతికి వచ్చేదాక పనులు మొత్తం యంత్రాల ద్వారానే చేస్తున్నారు. ఇక పత్తి , మిర్చి ఆముదం., వంటి పంటలు వేయడానికి దుక్కులు చదును చేయడానికి సైతం ట్రాక్టర్ల ద్వారానే చేస్తున్నారు. దీంతో సాగులో 80 శాతం పనులన్నీ యంత్రీకరణ ద్వారానే చేస్తున్నారు. కూలీలకు ప్రత్యమ్నాయంగా ఉపాధి పనులు లేకుంటే వలసలు పోయే అవకాశాలు ఉన్నాయని పలు సంఘాలు ఆందోళణ వ్యక్తం చేస్తున్నాయి.

జర్నలిస్టు వెంకటేష్‌ను కొడిదెల పరామర్శ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గత కొన్ని సంవత్సరాలుగా మెట్రో ఈవినింగ్ దినపత్రిక జిల్లా ప్రతినిధి గా పనిచేస్తున్న వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కొడిదెల రాము బుధవారం సాయంత్రం ఆయన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన త్వరగా కోలుకొని సమాజానికి ఎంతో సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మిత్రులు బాలాజీ బిల్లకంటి నందకుమార్ తదితరులు పాల్గొన్నారు

వాలీబాల్ టోర్నమెంట్ పారంభం



నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల కేంద్రంలో బుధవారం వాలీబాల్ టోర్నమెంటును మండల పరిషత్ అధ్యక్షురాలు సుశీల ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటమి సమానంగా పంచుకోవాలని ఆమె సూచించారు.నేటి ఓటమి రేపటీ గెలుపుకు నాంది అన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకునేందుకే క్రీడలను ఉండాలని ఆమె అన్నారు. జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు కాట్రావత్ మోహన్ నాయక్ మాజీ ఎంపీపీ ఏ నరసింహులు, తహసీల్దార్ రాంబాయి, ఎంపీడీవో లక్ష్మీదేవి, జడ్చర్ల రూరల్ సిఐ జమ్ములప్ప, ఎస్సై వెంకట్ రెడ్డి,కృష్ణారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం



నవతెలంగాణ - రాజాపూర్

జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని అనంతరం రాజపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం రాజాపూర్ సీఐ జములప్ప,పోలీసుల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా ప్రాంగణంలో 2కి, మి పరుగు పందెం అనంతరం మొదటి ఆటను వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల ఎమ్ఆర్ఓ రాంబాయి, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎస్సై వెంకట్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జడ్పీటీసీ మోహన్ నాయక్, మాజీ ఎంపీపీ హన్మగళ్ళ నర్సింలు, యూత్ వింగ్ అధ్యక్షులు బంగారు వెంకటేష్ ,సర్పంచ్ రవి నాయక్ ,రాజాపూర్ పోలీసులు, హై స్కూల్ ఉపాధ్యాయులు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

జనరిక్ మందుల దుకాణం ప్రారంభం

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రం నర్సింగాయపల్లిలోని మాత శిశు ఆరోగ్య కేంద్రం లో నూతనంగా నిర్మాణం చేసిన రెడ్ క్రాస్ జనరిక్ మందుల దుకానమును తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ప్రారంభించారని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ గులాం ఖాదర్‌ఖాన్, రెడ్ క్రాస్స్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా, జిల్లా కార్యదర్శి చీర్ల కృష్ణ సాగర్, పాలకవర్గ సభ్యులు గోనూరు యాదగిరి, సీనియర్ ఫార్మాసిస్ట్ వసీం అక్రమ్, ఫార్మసిస్టు కవిత, పరశురాముడు, ఎండీ పాషా, రమా వత్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామనికి చెందిన జవ్వాజి యాదయ్య(37) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు పార్టీ యువనేత దొండ్లపల్లి ఎంపిటిసి చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. .ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ముస్తాఫా, బ్యాగరి శేఖర్, వెంకటయ్య, అంజయ్య, శేఖర్, వినోద్ రెడ్డి, నారాయణ, రవి, అంజయ్య, వెంకటయ్య, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

'కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి'

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలోని బుధవారం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరైన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు, ప్రతి గ్రామ గ్రామాన పర్యటించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేస్తుందని వారు అన్నారు. అందుకే ప్రతి గ్రామంలో సర్పంచులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారావు మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత సర్పంచులు జితేందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక ఎంపిటిసి బాలయ్య మాజీ ఎంపిటిసి ఆశన్న కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి పులిందర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ క్యాలెండరావిష్కరణ

నవతెలంగాణ- బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం బాలనగర్ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బాలనగర్ వైస్ ఎంపీపీ వెంకటాచారి పెద్దయపల్లి గుండేడు ఎక్స్ రోడ్లో గల బుధవారం తన సొంత గృహం నందు విశ్వబ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంకి బాలానగర్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మనోరాచారి గౌరవాధ్యక్షుడు విష్ణుమూర్తి చారి ముఖ్య సలహాదారు చక్రం చారి ఇప్పుడే స్టార్ట్ అయింది సంగం ప్రధాన సలహాదారు వైస్ ఎంపీపీ వెంకటాచారి జిల్లా అధ్యక్షుడు విశ్వబ్రాహ్మణ సంఘం బ్రహ్మయ్య చారి ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి , వైస్ ఎంపీపీ వెంకటాచారి, గౌరవాధ్యక్షుడు విష్ణుమూర్తి ఆచారి,విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్ చారి కోశాధికారి కుమార్ చారి మాజీ అధ్యక్షుడు శ్రీనివాసచారి మాధవాచారి సత్యం చారి యూత్ ప్రధాన కార్యదర్శి మురళి చారి యూత్ అధ్యక్షుడు కిరణ్ చారి సంతు కుమార్ హరి చారి పెద్దరేవెళ్ల శేఖర్ చారి చరన్ చారి లక్షపాతి చారి నేరలపల్లి ఆంజనేయులు చారి పాండురంగ చారి గాలిగూడం శేఖర్ చారి విశ్వరూప చారి బాలానగర్ పురోహితుల సంఘం సత్యానారాయణ చారి శ్రీనివాసా చారి తదితరులు పాల్గొన్నారు

'సబ్సిడీ బియ్యం ఎత్తివేయడం రాజ్యాంగ హక్కు కాలరాయడమే'



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో సబ్సిడీ బియ్యాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడం రాజ్యాంగ హక్కును కాలరాయడమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం బుధవారం మహబూబ్ నగర్ మండల్ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ కూడు గుడ్డ నివాసం అందించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. సబ్సిడీ రద్దు చేయడం అంటే ఆహార భద్రత చట్టం తోపాటు నిరుపేదలు జీవించే హక్కును హరించడమే అన్నారు .తెల్ల రేషన్ కార్డు ఆధారంగా బతుకు తున్న కోట్లాదిమంది నిరుపేద కుటుంబాలను ఆత్మహత్యల వైపు పురిగొలిపే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భగవంతు, తదితరులున్నారు.

భర్తల పెద్దతనంపై కౌన్సిలర్ల నిరసన

- జడ్చర్ల మున్సిపాలిటీ అవినీతిమయమంటూ ఆరోపణ



నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన మహిళ ప్రజా ప్రతినిధుల భర్తల పెద్దతనం ఎక్కువైందంటూ ప్రజాక్షేత్రంలో గెలిచిన తమను పట్టించుకోవడంలేదని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశంలో నిరసన వ్యక్తం చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గత పదివేలుగా జడ్చర్ల నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్న రెండేళ్ల క్రితం జడ్చర్ల మున్సిపాలిటీ పాలకవర్గముగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల తీరుతో తీవ్ర సంతృప్తి ఎలా ఉంటుంది అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకు తగ్గట్టుగాని చైర్మన్ వైస్ చైర్మన్ ల వ్యవహార శైలి వ్యతిరేకిస్తూ అధికార పార్టీ చెందిన నాయకులే నిరసనలు దిగుతుండడంతో పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో ఇట్టే అర్థమవుతుంది. ఇది ఇలా ఉంటే చైర్మన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ వైస్ చైర్మన్ పాలాది సారిక రామ్మోహన్ ల వ్యవహారం కౌన్సిలర్లకు మింగుడు పడడం లేదని తమ తమ వార్డులలో పర్యటిస్తూ కనీసం తమకు సమాచారం కూడా అందివ్వడం లేదని కొందరు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడి ఏడాదిన్నర గడిచిన ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ వార్డులలో ఒక్క రూపాయి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాలేదని కానీ ఆయా వార్డులలో టాక్సీలు మాత్రం పెండింగ్ లేకుండా వసూలు చేశారంటూ కొందరు కౌన్సిలర్లు ఆరోపించారు. టాక్సీ వసులలో ముందున్న జడ్చర్ల మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుందని వసూలు చేసిన టాక్సీలో ఏమయ్యాయి కొన్ని కాలనీలలో ఎందుకు అభివృద్ధి పనులు చేపట్టడం లేదని అడిగితే కనీస సమాధానం కూడా ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రజాప్రతినిధులుగా మహిళలు ఎన్నికైనప్పటికీ వారి భర్తలే పరిపాలన కొనసాగిస్తున్నారని తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఫోటో షోలు నిర్వహిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. బుధవారం కూడా కార్యాలయంలో జరగాల్సిన సమావేశానికి కౌన్సిలర్లు అందరు వచ్చినప్పటికీ కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ కార్మికులకు అందజేయవలసిన సబ్బులు నూనెలు తదితర వస్తువుల పంపిణీ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ వ్యవహరించిన తీరును వారు తప్పు పట్టారు. ఇది ఇలాగే కొనసాగితే త్వరలోనే అధికార పార్టీ చెందిన నాయకులు రెండుగా రెండు వర్గాలుగా ఏర్పడే అవకాశం ఉందని మరికొందరు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోకపోతే భవిష్యత్తులో భర్తలపై వ్యతిరేకత మరో విధంగా చూపించే అవకాశాలు లేకపోలేదు.

'ఉపాధ్యాయుడిపై మూకదాడి చేసిన మనువాద దుండగులను అరెస్టు చేయాలి'



నవతెలంగాణ - మహబూబ్ నగర్

నిజాంబాద్ జిల్లా కోటగిరి పాఠశాల నందు పనిచేస్తున్న ఉపాధ్యాయుడిపై దౌర్జన్యంతో మూక దాడి చేసిన మనువాద దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా కేంద్రం లోని తెలంగాణ చౌరస్తా వద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనను ఉద్దేశించి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఎన్ వెంకటేష్, కే రవికుమార్ యుటిఎఫ్, ఆదిత్య ఎస్ వెంకటేష్ డిటి ఎఫ్ మహమూద్ లు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా చందాలు ఇవ్వలేదని మనసులో పెట్టుకొని నాలుగు నెలల తర్వాత కొంతమంది మనువాద దుండగులు విద్యార్థులకు శాస్త్రీయమైన పాఠాలు బోధిస్తుంటే దాన్ని సహించలేక ఫాసిస్టు ధోరణితో మల్లికార్జున్ అనే ఉపాధ్యాయుడిపై దాడి చేయడం, అమానుషంగా ప్రవర్తించి ఎంఈఓ మరియు పోలీసుల సమక్షంలోనే పాఠశాలలో అల్లరి చేసి ఉపాధ్యాయుడిని గుడి వద్దకు ఈడ్చుకొని పోయి దండం పెట్టించి, క్షమాపణ చెప్పించడం దారుణమన్నారు.రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించడం అని, ఇది రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని తెలిపారు. ఈ సంఘటనను సభ్య సమాజం ఖండించాల్సిన అవసరం ఉన్నదని, పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్పించే టీచర్లను అవమానపరచడం రాజ్యాంగ విరుద్ధంగా మూఢవిశ్వాసాలే నమ్మాలని ప్రోద్భలం చేయడం ఎంతో ఆక్షేపనీయమని అన్నారు. మనువాదుల ఆగడాలను, కార్యకలాపాలను తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలకు తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగానే ఇది జరిగిందని, మూక దాడులు తెలంగాణ రాష్ట్రంలో చోటు చేసుకోవడం శోచనీయమన్నారు. ఈ దాడికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నాయకులు ఎన్ వెంకటేష్ కే రవికుమార్,ఎన్ కిష్టయ్య, ఆదిత్య వెంకటేష్, శ్రీశైలం, నారాయణమ్మ, రవీందర్ గౌడ్, అజయ్ సుదర్శన్ హేమంత్ కుమార్ వి భాస్కర్, శంకర్ నాయక్, కథలయ్య, చంద్రయ్య, వేణుగోపాల్ వర్మ, జి నరేష్,ఖాదరయ్య,జయంతి, కవిత, రాధ, వెంకట స్వామి, రాములు,నర్మద, శాంత కుమారి, సంధ్య, నర్సప్ప పాల్గొన్నారు.

పండుగపూట పస్తులేనా ?

- పది రోజులు దాటిన అందని రేషన్ సరుకులు
- పండుగకు కూడా బియ్యం వచ్చే సూచనలు లేనట్లు.



నవతెలంగాణ-బాలానగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందిస్తున్న మండలంలో 34 రేషన్ దుకాణాలలో వస్తువులలో రేషన్ బియ్యం ప్రతినెల 1వ తేదీన చౌక ధర దుకాణాలకు వచ్చేవి జనవరి నూతన సంవత్సరం సందర్భంగా 10వ తేదీ అయినప్పటికీ రేషన్ బియ్యం రాకపోవటంతో లబ్దిదారులు ప్రతిరోజు షాపు ముందు తెరిశారా .. మూశారా అని వెళు తున్నారు అయితే 10వ తేదీ వరకు రాకపోతే ఈ సంవత్సరం సంక్రాంతి పండుగకు ఇబ్బంది కలుగుతున్నట్లు లబ్దిదారులు తెలిపారు. గత సంవత్సరం ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ బియ్యం లబ్దిదారులకు అందించేవారు ఈ సంవత్సరం 2023 ఇంతవరకు నిత్యవసర వస్తువులు రాకపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఉచిత బియ్యాన్ని సరఫరా చేయాలని కోరుతున్నారు.

రెండు రోజుల వరకు రాకపోవచ్చు

స్టాక్ పాయింట్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని ఇంకా రెండు రోజుల వరకు రాకపోవచ్చని సమాధానం ఇచ్చారు.

ఉపతహసీల్దార్ దేవేందర్

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నవతెలంగాణ- హన్వాడ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఆర్డీఏ పీడీ యాదయ్య సూచించారు. బుధవారం మండల పరిధిలోని రాకమకొండ దేవాలయంలో ఎంపీపీ బాలరాజ్ అధ్యక్షతన సర్పంచులకు ఎంపీటీసీలకు పంచాయతీ కార్యదర్శులకు అంగన్వాడీ సూపర్వైజర్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు వైద్య సిబ్బందికి ఉపాధి హామీ సిబ్బందికి అధికారులకు కంటి వెలుగు కార్యక్రమం పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో 18 ఏళ్ల పైబడిన వారందరికీ కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వాములు చేసి అవసరమైన వారికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందజేస్తుందన్నారు. అందుకు ప్రజాప్రతినిధులు అంగన్వాడీ ఆశా ఐకెపి సిబ్బంది పాల్గొని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయించాలని సూచించారు. ఎంపీపీ బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకుప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని కోరారు గ్రామాల్లో ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్నా సర్పంచ్ల కీలకపాత్ర పోషించాలని గతంలో పోషించారని అన్నారు గ్రామాల్లో ఉన్న అంగన్వాడి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అందరిని సమన్వయపరిచి వారికి సూచనలు అందించాలని సూచించారు.జనవరి 18న మండలంలో హన్వాడ టంకర సల్లోనిపల్లి గ్రామాలలో మొదటి విడత ప్రారంభమవుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ గౌడ్ , తహసీల్దార్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి, జిల్లా ఆప్షన్ మెంబర్ అన్వర్ హుస్సేన్ ,మండల కో ఆప్షన్ నెంబర్ మన్నాన్ ,ఎంపీఈవో వెంకటరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ శ్వేత, డాక్టర్ ప్రగతి, స్థానిక సర్పంచి సుధా రెడ్డి ,మాదారం సర్పంచ్ రామయ్య, సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.



"నవతెలంగాణ" క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నవ తెలంగాణ 2023 క్యాలెండర్‌ను చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'నవతెలంగాణ పత్రిక' ప్రజాసమస్యలు ప్రభుత్వదృష్టికి తీసుకు వచ్చే ప్రజా గొంతుకగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు కృషి మంత్రి నిరంజన్‌రెడ్డి

నవ తెలంగాణ వనపర్తి : పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వైద్య ఖర్చులకు నిధులు విడుదల చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రు. 48,20,500ల చెక్కులను 150 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. మాత శిశు సంరక్షణ కేంద్రం పరిధిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జనరిక్ ఫార్మసీ ప్రారంభించారు. రూ.360 లక్షలతో చేపట్టిన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఈవీఎంల భద్రత పక్కాగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్

నవ తెలంగాణ - కందనూలు

కొత్త ఈవీఎంల భద్రత పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పీ.ఉదయ్ కుమార్ సూచించారు. బుధవారం జిల్లాకు వచ్చిన కొత్త ఈవీఎంలను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎం గోడౌనులో భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ ఉదయం 9 గంటలకే ఈవీఎం గోదాంకు చేరుకొని, మూడు పెద్ద వాహనాల్లో వచ్చిన ఈవీఎం షీల్‌లను పరిశీలించి ఓపెన్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైదరాబాదు వారి ఆదేశాను సారం కొత్త ఈవీఎంలు హైదరాబాద్ ఈసీఎల్ నుంచి జిల్లాకు రావడం జరిగిందన్నారు. జిల్లాకు(1433) బ్యాలెట్ యూనిట్లు, (1119) కంట్రోల్ యూనిట్లు జిల్లాకు వచ్చాయని పేర్కొన్నారు. ఈవీఎంలు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే గోదాంలో ఎలక్ట్రికల్ ఏమైనా మైనర్ రిపేర్స్ ఏమైనా ఉంటే పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.అన్ని బాక్స్ నంబర్లను సరిచూసుకోవాలని వచ్చిన ఈవీఎంల సంఖ్యను హాజరైన రాజకీయ పార్టీనిధుల సమక్షంలో చూయించి భద్రపరచాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, ఎన్నికల సెక్షన్ అధికారి కరుణాకర్, శ్రీనివాసులు, అశోక్, బీఆర్ఎస్ నుంచి చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ వైఎస్సార్ నుంచి హుస్సేన్, కాంగ్రెస్ నుంచి శ్రీను, బీజేపీ తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు రక్త, అవయవదాన నమోదు

నవతెలంగాణ - ఆత్మకూర్

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకనంద సేవ సమితి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో గురువారం రక్తదాన శిబిరం, అవయవ దాన నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి బాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం10:00 నుంచిసాయంత్రం 4.00 గంటల వరకు ఇట్టి కార్యక్రమాలు నిర్వహి స్తామని రెడ్ క్రాస్ సొసైటీ వారిచే రక్తదాన శిబిరం, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవయవ దాన నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతలు రక్తదానం చేయుటకు ముందుకు రావాలని,అదేవిధంగా ఎవరైనా తమ మరణ అనంతరం అవయవ దానం ఇచ్చుటకు అవయవదాన నమోదు కార్యక్రమం సైతం నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఇట్టి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలలో సంక్రాంతి సంబురాలు



పాన్‌గల్ : తెల్లరాళ్లపల్లి లిటిల్‌స్టార్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో బుధవారం సంక్రాంతి సంబురాలను పాన్‌గల్ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు ముగ్గుల పోటీలు,భజనలు,కోలాటాలు పాటలు సంస్కృతి కార్యక్రమాలు,ఎడ్లబండ్లు, సంక్రాంతికి భోగీలు, బతుకమ్మ సంబురాలు, గంగి ఎద్దుల ప్రదర్శన పల్లెసంస్కృతిపై తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగపై పల్లెలు ఉన్న సంస్కృతిపై విద్యార్థులు వేషధారణ,ఆట పాటలతో అలరించారు. కార్యక్రమంలో ట్రస్మారాష్ట్ర నాయకులు ప్రకాష్,తస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ భాగ్యలక్ష్మి చంద్రశేఖర్ ఆ పాఠశాల కరెస్పాండెంట్ కాకుమాంజనేయులు, ప్రిన్సిపాల్ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

వరి సాగుపై అవగాహన

వీపనగండ్ల : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులకు డ్రం సీడర్‌తో వరిసాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వరి దిగుబడులు గణ నీయంగా తగ్గుతున్నాయని అన్నారు. అంతేకాక అధిక కూలీల రేట్లతో సాగు ఖర్చు పెరిగి వరి సాగు గిట్టుబాటు కావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో వరి సాగులో ప్రత్యామ్నాయ పద్ధతుల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డ్రం సీడర్ పద్ధతిలో విత్తినప్పుడు ఒక చదరపు మీటర్‌కు ఉండవలసిన మొక్కల సంఖ్య కచ్చితంగా ఉండటంతో వరి దిగుబడులు నాటు వేసిన వరికన్నా అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. ఒక నిర్దిష్ట దూరంలో డ్రం సీడర్ ద్వారా విత్తడం జరుగుతుందన్నారు. అంతరకృషితో వేర్లు బాగా పెరిగి దిగుబడులు పెరుగుతాయన్నారు. నాటు వేసిన వరి కన్నా ఐదు, ఏడురోజులు ముందుగా డ్రం సీడర్‌తో వేసిన వరి కోతకు వస్తుందన్నారు. రైతులు డ్రం సీడర్ విధానంపై సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని పేర్కొన్నారు కార్యక్రమంలో ఏఈఓ, రజిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

దోబీ ఘాట్‌కు స్థల పరిశీలన

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని రజకుల కోసం మాడ్రన్ దోబీఘాట్ నిర్మాణం కోసం పరమేశ్వరస్వామి చెరువు కింది స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, రజక సంఘ సభ్యులు ప్రసాద్, రాము, ఆనంద్ , బాలరాజ్ పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

నవ తెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని గాంధీచౌక్ వద్ద వడ్డెర సంఘం ఆధ్వర్యంలో బుధవారం వడ్డే ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె గోపాల్,వడ్డె వెంకటన్న, మండల అధ్యక్షుడు ఏ. రాములు కార్యదర్శి, వీ.రాంబాబు, పట్టణ అధ్యక్షుడు వడ్డె శివన్న, కార్యదర్శి వడ్డె గోవిందు ,వడ్డె మాసన్న, చిన్న రాయుడు, శ్రీనివాసులు, రాముడు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని నేతాజీ నగర్‌కు చెందిన కీర్తిశేషులు కరెంటు రాములు భార్య పుష్పవతమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కే .ప్రశాంత్‌రెడ్డి బాధితుల ఇంటికి చేరు కొనిభౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి నివాళి

నవతెలంగాణ - అమరచింత : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మదగాని గొల్ల పెద్ద బుచ్చన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మండలకేంద్రంలో మంగళవారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ యాదవ్, కాంగ్రెస్ పీసీసీ సభ్యులు కే ప్రశాంత్ కుమార్‌రెడ్డి , నారాయణపేట నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి వాకిటి శ్రీహరిలు బుధవారం భౌతికయానికి పూలమా లవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, పట్టణ అధ్య క్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాస్, అమరచింత ప్రధాన కార్యదర్శి మనాన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్యామ్ కుమార్, ఉపాధ్యక్షులు ప్రకాశం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు విష్ణు పాల్గొన్నారు.

రేపటినుంచి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

- పలు ప్రాంతాల నుంచి భారీగా తరలి రానున్న భక్తులు





నవతెలంగాణ -తిమ్మాజిపేట

స్వయంభు లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం మండల కేంద్రం తిమ్మాజీపేటకు 6 కి.మీ దూరంలో ఉన్న అప్పాజీపల్లి గ్రామ సమీపంలో నరసన్న గుట్టపై వెలిశారు. స్వామికి ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్స వాలకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు నాగర్ కర్నూల్ జిల్లాలోని భక్తులతో పాటు హైదరాబాద్ పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తారు. నరసన్న గుట్టపై గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణోత్సవం లో ఆయా ప్రాంతాల ప్రజలు పాల్గొంటారు.

ఆలయ పునర్నిర్మాణం : నరసన్న గుట్టపై లక్ష్మీ నరసింహ స్వామికి దేవాలయాన్ని దాతలు ప్రభుత్వ సహకారంతో గ్రామస్తులు పునర్నిర్మాణం చేశారు. గతంలో భక్తులు గుట్టపైకి నడిచి వెళ్లాల్సి ఉండేదని ప్రస్తుతం భారీ వాహనాలు కూడా వెళ్లేలా సీసీ రోడ్లు వేశారు. రోడ్డుకు ఇరువైపులా హరితహారం లో భాగంగా మొక్కలను నాటి ఆహ్లాదకరంగా మార్చారు గుట్టపై వాహనాలను నిలిపే పార్కింగ్ సదుపాయాన్ని కల్పించారు. నిర్మించారు గ్రామానికి వెళ్లే దారిలో గుమ్మకొండ గ్రామం వద్ద దేవాలయ ఆర్చిని నిర్మించారు. రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ దేవాదాయ శాఖ నుంచి సుమారు రూ. 68 లక్షలు మంజూరు కావడంతో ఆలయాన్ని ఆధునీకరించారు. కూడుపర్తి గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి రాజేందర్ రెడ్డి సోదరుల సహకారంతో ఆలయం ముందు విశాలంగా మండపం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. హైదరాబాదుకు చెందిన రాజశేఖర్ రెడ్డి దంపతులు భక్తుల కోసం ఐదు లక్షల రూపా యలతో వంటశాలను నిర్మించారు. ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి నిధులతో భక్తుల సౌకర్యార్థం మరుగు దొడ్లు నిర్మించారు.అలాగే గుమ్మకొండ గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్ సహకారంతో స్వామివారి కోసం పూల తోటను ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రతి శనివారం పర్వదినాలలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

స్వామి వారి చరిత్ర : లక్ష్మీ నరసింహ స్వామి హిరణ్య కాశపుడిని సంహారం అనంతరం ఇక్కడి గుట్టపై సేద తీరినట్లు చరిత్ర ఉంది. మొదట స్వామి వారిని సుమారు వంద సంవత్సరాల క్రితం గుట్టపై నరసింహ స్వామి గృహలో ఉన్నట్లు గుర్తించినట్లు పురాణం చెబుతుంది. గుట్టపై భారీ రాతిని చెక్కడంతో కొంత దారి ఏర్పడింది. గుట్టపై ఆలయం వద్ద విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు విద్యుత్ స్తంభం కోసం గుంత తీయడం వల్ల నీరు ఉబికి వచ్చింది. దానినే గుండంగా మలిచారు. లక్ష్మీనరసింహ భక్తులకు దర్శనమిస్తూ ఉండడంతో ఈ గుట్టను నర్సన్న గుట్టగా పిలుస్తున్నారు.

తమ దేవుడు నరసింహుడి ని భక్తితో కొలిస్తే కోరిన కోర్కెలు తీర్చే దేవుడు అనే నానుడి ఉంది. అప్పాజీపల్లి తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు లక్ష్మీ నరసింహ స్వామి తమ ఇలవేల్పుగా కొలుస్తారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

13న కళ్యాణోత్సవం : ప్రతి సంక్రాంతికి స్వామివారి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి బ్రహోత్సవాలు శుక్రవారం నుంచి 13న ఉత్సవాల అంకురార్పణ, సుదర్శన హెూమం సాయంత్రం పల్లకి సేవ శనివారం 14న స్వామి వారి కళ్యాణం అన్నదానం రాత్రికి రథోత్సవం ఆదివారం 15న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

'కంటి వెలుగు' బృహత్తర కార్యక్రమం

- 18 నుంచి రెండవ విడత
- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ వనపర్తి : ప్రభుత్వం ఒక బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, 18 సం.లు పూర్తైన ప్రతి ఒక్కరికి దృష్టిలోపం నివారించేందుకు ఈ నెల 18 నుంచి నిర్వహించ నున్న రెండవ విడత "కంటి వెలుగు" కార్యక్రమంలో సత్ఫలితాలు సాధించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఆర్.జీ. గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రెండవ విడత "కంటి వెలుగు" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 18నుంచి 100 రోజులపాటు, (28) బృందాలతో నిర్వహించ నున్న రెండవ విడత "కంటి వెలుగు" కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. కంటి పరీక్షలు ఉదయం గం.09.00 ల నుంచి సాయంత్రం గం.04.00 ల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిబ్బంది సమయ వేళలను పాటించాలని ఆదేశించారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలలో, (80) మున్సిపాలిటీ వార్డులలో, (28) బృందాలతో "కంటి వెలుగు" కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన అన్నారు. 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపం వున్న వారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.నాగర్ కర్నూల్ పార్ల మెంటు సభ్యులు రాములు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం ముందుచూపుతోఈ కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వ హించిన వెంటనే రీడింగ్ అద్దాలను ఇవ్వడం జరుగు తుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు చాలా మంచి కార్యక్రమం అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలో 18 సం.లు పూర్తైన దాదాపు 4.52 లక్షల మంది ఉన్నారని, ప్రతిరోజూ గ్రామీణ ప్రాంతాలలో 300 మందికి, పట్టణ ప్రాంతాలలో 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలనిసూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు "పల్లె నిద్ర" చేయాలన్నారు. గిడ్డంగుల చైర్మన్ సాయి చంద్ మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను అందించటం చాలాగొప్పఆలోచనఅని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అపూర్వ రావు, జిల్లా అదనపు కలెక్టర్‌లు ఆశిష్ సంగ్వా న్, వేణుగోపాల్, జెడ్పీ వైస్ చైర్మన్, ఆర్‌డీవో పద్మావతి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, డీఎంహెచ్ఓ రవిశంకర్, ఏఓ. సాయి నాథ్, కురు మూర్తి, సింగిల్ విండో చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ వనపర్తి : గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి జిల్లాలోని సర్పంచులు బుధవారం వినతిపత్రం అందజేశారు. 10 నెలల నుండి పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయితీలకు నిధులు విడుదల చేయాలని, పెండింగ్ బకాయిలు ఇవ్వాలని, ఎల్ ఐ డి బల్బులు గ్రామ పంచాయతీకే అప్పగించాలని కోరుతూ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ యాశ్విన్ భాష, జిల్లా పంచాయతీ అధికారులకు వివిధ డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.బుధవారం తెలంగాణ సర్పంచుల సంఘంవనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్ జి గార్డెన్ కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చిన అధికారులకు ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడివినతి పత్రాన్ని సర్పంచులు అందజేశారు. ఎంపీ, రాములు, పంచాయతీ జిల్లా అధికారి జిల్లా కలెక్టర్‌యాస్మిన్‌భాషలకు వినతి పత్రం అందజేశారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం : జిల్లా ఎస్పీ



నవ తెలంగాణ- వనపర్తి రూరల్

ఆపద సమయంలో చేసే రక్తదానంతో మరొకరికి ప్రాణదానంఅని జిల్లా ఎస్పీ అపూర్వరావు అన్నారు.బుధవారం జాతీయ యువజన దినో త్సవం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని కల్యాణ సాయి గార్డెన్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ రక్తదానంపై ప్రజలు ఎటువంటి అపో హలు పెట్టుకోవద్దన్నారు. క్యాన్సర్ హిమోఫిలియా, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్నవారి కోసం రక్తంఅవసరం ఉంటుందని గుర్తుచేశారు. రక్తదాన శిబిరంలో జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది యువకులు మహిళలు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 62 మంది రక్తదానం చేశారని రక్తదానం చేసినటువంటి వారికి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారికి ప్రశంసాపత్రం , పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డీఎస్పీ ఆనంద్‌రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసచారి, సీఐ శ్రీనివాస్ రెడ్డి , రత్నం, వనపర్తి రూరల్ ఎస్సై చంద్రమోహన్ , రామరాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు ఎస్పీ పి ఆర్ ఓ లు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ , వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా, జిల్లా సెక్రటరీ కృష్ణసాగర్,పాలకవర్గ సభ్యులు గోనూరు యాదగిరి, సామాజిక కార్యకర్త పోచ రవీందర్ పాల్గొన్నారు.

యువకుల రక్తదానం

నవతెలంగాణ - ఆత్మకూర్

జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా వనపర్తి పట్టణములో పోలీ శాఖ, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆత్మకూర్,అమరచింత మండలంలోని కొంతమంది యువకులుహాజరై రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో మహేందర్ ,రాజు ,శివన్న, చెన్నయ్య ,వెంకటేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వనపర్తి, అపూర్వరావు, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, ఆత్మకూరు సీఐ కే.ఎస్ . రత్నం, ఆత్మకూరు ,అమర్ చింత సబ్ ఇన్స్పెక్టర్లు పీ మహేష్ గౌడ్, శివ శంకర్ నాయుడు, ఆత్మకుర్ ఒకటవ వార్డు కౌన్సిలర్ చెన్నయ్య, సయ్యద్ ఇమామ్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - చిన్నంబావి

కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధిపై మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత 20 ఏళ్ల తన పరిపాలనకు సంబంధించి నియోజకవర్గంలో సాధించిన అభివృద్ధి అంశాలతో కూడిన క్యాలెండర్ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో తన కార్యకర్తల ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా తాను ఎమ్మెల్యే, మంత్రిగా సాధించిన ప్రగతి అంశాలతో కూడిన క్యాలెండర్‌ను విష్కరించారు. విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పీజీ సెంటర్ ఏర్పాటు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, జూరాల గ్రావిటీ కెనాల్, బీమా పథకాల ద్వారా సాగునీటి అందించిన ఘనత తనదేనని అన్నారు. ధాన్యం నిలువ చేసుకునే గోదాం, నూతన మార్కెట్ యార్డ్ ఏర్పాటు, తన తల్లిదండ్రుల పేరుపై రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తను విద్యాసంస్థలకు ఉచిత స్థలాలు అందించినట్లు వివరించారు. ముంపుకు గురైన అయ్యవారిపల్లి గ్రామస్తులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు, విద్యార్థులకు కంప్యూటర్, కుట్టు మిషన్ శిక్షణ అందించి దాదాపు పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రజాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. పలు గ్రామాలలో వందలాది క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ బీచ్ పల్లి యాదవ్, నాయకులు విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, సర్పంచులు రంజిత్ కుమార్, తిరుమల్ రెడ్డి, సురేందర్ సింగ్ కొత్త కళ్యాణ్ రావు వడ్డేమాన్ బిచ్చన్న గోవిందు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం క్యాలెండంను ఆవిష్కరించిన మంత్రి



వనపర్తి : తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా జిల్లా కమిటీ రూపొందించిన 2023 సంవత్సరం క్యాలెండర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని కాబట్టి రైతు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో లివ్యవసాయ శాఖ జిల్లా అధికారి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్‌లి, రైతులు,నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



కొత్తకోట: 2023 సంవత్సరాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో ముద్రిం చిన క్యాలెండర్‌ను బుధవారం కొత్తకోట మండలకేంద్రం లో మున్సిపల్ కార్మికులచే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్య క్రమంలో వనపర్తి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటయ్య, మున్సిపల్ కార్మికులు జె కురుమన్న, శేఖర్, బాలస్వామి, వరప్రసాద్, డేవిడ్, లక్ష్మి, శిరీష, సరళ, సుశీల పాల్గొన్నారు.

నేడు రాచాల ఆమరణ నిరాహార దీక్ష

నవతెలంగాణ - కొత్తకోట

కానాయపల్లి శంకరసముద్రం నిర్వాసితుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ కొత్తకోట పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గురువారంఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు.ఈ దీక్షలో శంకరసముద్రం నిర్వాసితులు, కుడికాలువ ఆయకట్టు రైతులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,రైతు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ విజ్ఞప్తి చేసింది. పునరావాస కేంద్రంలో అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరాహారదీక్షలో గ్రామస్తులు అధికసంఖ్యలో మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు.

'సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత'

నవతెలంగాణ - శ్రీరంగాపూర్

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి సంబంధించిన నాగమ్మ బాలస్వామి తండ్రి బక్కన్న, గొల్ల చింతలి రాజేష్ తండ్రి వెంకటయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మంత్రి నిరంజన్ రెడ్డికి రుణపడి లబ్దిదారులు పేర్కొన్నారు. మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పృధ్వీరాజ్, గ్రామ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, జమ్మన్నగారి కురుమూర్తి వార్డ్ మెంబర్‌సంపత్ నాయుడు, బీసమ్మ, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఐదవ మహాసభ గోడపత్రిక విడుదల

నవతెలంగాణ - శ్రీరంగాపూర్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్, మండలంలో గురువారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి తిమ్మప్ప ఆధ్వర్యంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఐదవ మహాసభ గోడపత్రికను ఆవిష్కరించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మిటీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు చంద్రయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు నరసింహ, భరత్, గోవర్ధన్‌గౌడ్, సత్యనారాయణ, నాగమణి, మోహన్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్వేత గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిమ్మప్ప మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ ఆహ్వాన పత్రిక అందించి, రాష్ట్ర మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పన్నులు వసూలు చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో వందశాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ పనులు, నర్సరీ, ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్సు, మున్సిపాలిటీ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. జిల్లా కేంద్రంలోని ఐడీ ఓ సి సమావేశ మందిరంలో వనపర్తి మున్సిపాలిటీ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, డి ఇ, ఏ ఈ, టిపిఎస్ సానిటరీ ఇన్స్పెక్టర్ రెవెన్యూ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

అర్థశాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్



నవతెలంగాణ - పెబ్బేర్

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకుడు ఈ ప్రదీప్‌కి అర్థశాస్త్ర విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ వారు మంగళవారం గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే కృష్ణారెడ్డి పర్యవేక్షణలో రోల్ ఆఫ్ ఎన్జీ ఓస్ ఇన్ వాటర్ షెడ్ డెవలప్మెంట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ రంగారెడ్డి జిల్లా ఆప్ ఏ.పీ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ ప్రకటించడం జరిగిందని ప్రదీప్ తెలిపారు. వాటర్ షెడ్ వల్ల నీటి సుస్థిరత పెరిగి రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడతాయని, ఈ డాక్టరేట్ పెబ్బేరు కళాశాలలో పనిచేస్తూ పొందడం చాలా సంతోషంగా ఉందని ప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు.

పోలీసుల సూచనలు పాటించాలి

• సీఐ సైదులు

నవతెలంగాణ- కల్వకుర్తి

సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు వెళ్లేవారు పోలీసుల సూచనలు తప్పనిసరి పాటించాలని కల్వకుర్తి సీఐ సైదులు బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంట్లో బంగారు ఆభరణాలు గాని, విలువైన వస్తువులు గాని ఉంచరాదని కోరారు. అదేవిధంగా ఇంటి ప్రధాన డోర్‌కు సెంట్రల్ లాక్ సిస్టం ఏర్పాటు చేయించుకోవాలని, ఇంటి బీరువా తాళాలు ఎక్కడపడితే అక్కడ పెట్టరాదని సూచన చేశారు. జాగ్రత్తలు పాటిస్తే దొంగతనాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -కందనూలు



ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరణను బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వబాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య నోడల్ అధికారి శ్రీ జి. వెంకటరమణ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ లెక్చరర్లుగా సర్వీసు క్రమబద్ధీకరించబడిన వి. మద న్మోహన్‌రెడ్డి, రవిప్రకాష్, వెంకట్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ లెక్చరల సంఘం తరపున శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డి. సైదులు, ప్రధానకార్యదర్శి భగవేణి నరసింహులు, ఉపాధ్యక్షురాలు ఎస్.సుప్రజాత, జాయింట్ సెక్రెటరీ కె. లక్ష్మి, కో-శాధికారి బి.రవీందర్, కే.పద్మావతమ్మ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ గంటా వినయ్‌కుమార్, మదన్మోహన్ రెడ్డి, రవి ప్రకాష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్‌కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



నూతన ఆసరా పింఛన్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొవాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబంలో పింఛన్ దారుడు చనిపోతే (భార్యచనిపోతే భర్తకు, భర్తచనిపోతే భార్యకు) అతడి స్థానంలో కుటుంబంలో ఒకరికి పింఛన్ పొందే అవకాశం ఉందని అర్హులైన వారు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సదా అవకాశాన్ని మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

ఈ నెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభల గోడపత్రికను బుధవారం సాయంత్రం పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చిన్నయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు సుధారాణి జిల్లా నాయకులు బాలరాజు, ఎల్లయ్యగౌడ్, రామేశ్వరయ్య, షీలా ఈశ్వరమ్మ, సుజాతపాండయ్య ప్రసాద్, ఎల్లయ్య పాల్గొన్నారు.

కందనూలు: ఈ నెల 13,14 తేదీలలో నిర్వహించనున్న టీఎస్, యూటీఎఫ్ ఐదోమహాసభలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, ఎం.శ్రీధర్‌శర్మ పిలుపునిచ్చారు. అనంతరం మహాసభల పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పూర్వ అధ్యక్షుడు పి.వహీద్‌ఖాన్, సీనియర్ నాయకులు రవికుమార్, ఆర్ సత్యం, ఎండీ.ఖాజా సలీం, విశ్వేశ్వరయ్య పాల్గొన్నారు.

ప్లాసిక్ నిషేదాన్ని చిత్తశుద్ధితో అమలుపరచాలి

• ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు మహబూబ్ అలీ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్లాస్టిక్ నిషేదంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తయారీ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలే తప్ప వీధి వ్యాపారస్తులపై ప్రతాపం చూపిస్తూ వారిపై కేసులు పెట్టడమేమంటని ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు మహబూబ్ అలీ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం ప్లాస్టిక్‌పై నిషేధాన్ని విధించడం స్వాగతించదగ్గ విషయమేనని తెలిపారు. ప్లాస్టిక్ భూతాన్ని క్షేత్రస్థాయిలో ఉత్పత్తిని అడ్డుకోకుండా పండ్లు, కూరగాయలు అమ్ముకునే చిరువ్యాపారులపై తరచుగా దాడులు చేసి కేసులు బానాయించి వారిని వేధించడం సబబు కాదన్నారు. స్థానికంగా ఉన్న కిరాణా వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తున్నందుననే చిరు వ్యాపారులు వారి నుంచి కొను గోలు చేస్తున్నారని, అలాంటప్పుడు కిరాణ వ్యాపారులపై కేసులు ఎందుకు పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు.పాలకులకు, అధికారులకు ప్లాస్టిక్ రహిత సమాజానికై చిత్తశుద్ధి ఉంటే ముందు పెద్ద పెద్ద కిరాణా షాపులలో ప్లాస్టిక్ కవర్ల విక్రయాన్ని అరికట్టి వారిపై కేసులునమోదు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయిలో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- కల్వకుర్తి

పట్టణంలోని గ్రామర్‌స్కూల్ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియడ్ పోటీలలో ప్రతిభచాటారు. ఎనిమిదోతరగతి చదువుతున్న మణిదీప్ రాష్ట్రస్థాయి ప్రతిభాన్వేషణ పోటీలలో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించి సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రేణుధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ఎస్పీ కార్యాలయ పనుల పరిశీలన



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న కలెక్టర్, ఎస్పీ కార్యాలయ నిర్మాణం పూర్తిదశలో ఉన్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, ఈ సందర్భంగా మిగిలినా పనులను వెంటనే పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులు నెలాఖరు వరకు పూర్తిచేయాలని సూచించారు. పనులు పూర్తయిన వెంటనే సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రంలోని పర్యటించి ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి రూ. లక్షా విరాళం



నవతెలంగాణ -అచ్చంపేట

మండల పరిధిలోని బోల్గాట్‌పల్లి గేటు వద్ద లెనిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి అమ్రాబాద్ మండలంలోని దోమల పెంట గ్రామానికి చెందిన మక్బుల్ జ్ఞాపకార్థంగా అతడి కుమారుడు ఇద్రీస్ బుధవారం రూ. లక్ష రూపాయల చెక్కును చైర్మన్ ఖదీర్‌కు ఇచ్చారు.

ఏకకాలంలో రూ. లక్షా మాఫీ చేయాలి

నవ తెలంగాణ -కొల్లాపూర్ రూరల్

మండలంలో సీపీఎం మండల కమిటీ సమావేశం భాస్కర్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బి శివవర్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ రైతులకు రూ. లక్ష రూపాయ లు ఏకకాలంలో రుణమాఫీచేస్తామని ఇచ్చినహామీని అమలు చేయడంలో ప్ర భుత్వం పూర్తిగా విఫలమైం దన్నారు. ప్రభుత్వం రైతుబంధు డబ్బులు పట్టుకో వద్దని చెప్తున్నా బ్యాంకర్లు రైతుల్ని వేధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిగుస్తున్నా రన్నారు. తక్షణమే ప్రభుత్వం వడ్డీతో కలిపి పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కొత్త రుణాలు ఇవ్వ కుండా బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తక్షణమే రైతం దానికి కొత్త రుణాలు ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్ర మంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు బాలపిరు, ఎండీ సలీం, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతోనే మానసిక ఉల్లాసం

• వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నవతెలంగాణ- ఉప్పునుంతల

క్రీడలతోనే మనిషి ఉల్లాసంగా ఆరోగ్యంగా ఉంటాడని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వాలీబాల్‌పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించాలని క్రీడలతో సాధ్యమవుతుందని, అదేవిధంగా మనిషిలోని మానసిక ఉల్లాసం పెరుగుతుందని వారన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కాసేపు వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరచారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి క్రీడామైదానాలు ఏర్పాటు చేస్తుందని వాటిని ఉపయోగించుకొని యువకులు ముందుకు సాగాలని వారు సూచించారు. వారితోపాటు డీఎస్పీ కృష్ణకిషోర్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎస్సైశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ.. యువజన దినోత్సవంస్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీలలో వివిధగ్రామాల నుంచి 12టీంలు పాల్గొన్నట్లు తెలిపారు. క్రీడాకారులకు తాగడానికి మంచినీరు మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

కార్మికులకు సామాగ్రిని వెంటనే ఇవ్వాలి

• మండల సీపీఎం కార్యదర్శి దశరథం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పంచాయతీలలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెలా ఇచ్చే నూనె, సబ్బులు, శానిటైజర్లను ప్రతినెలా క్రమం తప్పకుండా ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి దశరథం అన్నారు. బుధవారం మండలంలోని పాత తాసిల్దార్ కార్యాలయంలో పంచాయతీ కార్మికుల సంఘం ఇంద్రకంటి బాలస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మండల సీపీఎం కార్యదర్శి దశరథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు ప్రతినెల ఇచ్చే నూనె, నానిటైజర్, సబ్బులు ప్రతినెల తప్పనిసరిగా ఇవ్వాలనిన్నారు. అలాగే ప్రతినెలా తప్పనిసరిగా నెలసరి జీతం ఇవ్వాలని, కొన్ని పంచాయతీలలో రెండు, మూడు నుంచి జీతాలు ఇవ్వ లేదని తమ దృష్టికి తెచ్చారని ఆయన అన్నారు. వెంటనే జీతాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం సెక్రెటరీ చంద్రయ్య, ఎల్లమ్మ, రవి, రాజేందర్, చిన్నమ్మ, గౌరమ్మ, బాలేశ్వరమ్మ, జ్యోతి చంద్రకళ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలో పంచాయతీ కార్మికులకు బూట్లు, గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ ఈఓ సాధిక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు డీ ఈశ్వర్ మాట్లాడుతూ.. కార్మికులు డ్రైనేజీ మురుగు కాల్వలు శుభ్రంచేస్తూ అనారోగ్యం బారిన పడుతున్నా పంచాయతీలో కనీస పరిమాణాలు పాటించకుండా మురుగును తొలగించే కార్మికులకు కనీస మాస్కులు, బూట్లు, గ్లౌజ్‌లు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. వెంటనే కార్మికులకు పంపిణీ చేసి ఆరోగ్యాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకురాలు చిట్టెమ్మ అమ్ములమ్మ మహేష్, ఆర్టిస్ట్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



అందరికీ ఆయుష్మాన్ భారత్ పథకం ఫలాలిందివ్వాలి

• బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండా నగేష్

నవతెలంగాణ -బిజినేపల్లి

అణగారినవర్గాల ఆరోగ్యం భద్రతకోసం కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్ పథకం ఫలాలు అందరికీ అందివ్వాలని జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి కొండా నగేష్ కోరారు. మండలంలో బుధ వారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అణగారిన వర్గాల అభ్యున్నతికోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా సంక్షేమ ఫలాలు అందకుండా అడ్డుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో ఆయుష్మాన్‌భారత్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడమే ధ్యేయంగా గ్రామ గ్రామాన ప్రజలకు బీజేపీ కార్యకర్తలు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకంద్వారా ఒక్కొక్కరికీ ఐదుకిలోల బియ్యం చొప్పున ఉచితంగా రెండు సంవత్సరాలపాటు కేంద్ర ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే మరోసారి ఏడాది పాటు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇవ్వాల్సిన బియ్యం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రతి రేషన్ దకాణంలో రాష్ట్ర ప్రభుత్వం కోటా బియ్యం ఎందుకు ఇవ్వడం లేదో బీజేపీ కార్యకర్తలతోపాటు ప్రజలు పేదలకు ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. పేదలు అనారోగ్యం పాలైతే ఆస్పత్రిలో ఉచితంగా ఏడాది కాలంపాటు రూ. 5లక్షల వరకు ఉచితంగా ఆరోగ్య బీమా పొందే అవకాశం ఉన్న ఆయుష్మాన్‌భవ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల నుంచి అమలు చేయకుండా తాత్సరం చేస్తుందని, ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా ఆ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజలకు సూచించారు. పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఆయుష్మాన్ భవ పథకాన్ని అమలు చేయ కుండా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోలుదాసురాము, కాటగౌని శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మినారాయణ, బాలస్వామి, బాలరాజ్, వంగ రాఘవేందర్‌గౌడ్, పర్వతాలు, శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, శివారెడ్డి, ఆంజనేయులు, రాములు, చంద్రయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..

నవతెలంగాణ- కందనూలు

దేశంలోని పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోందని అసెంబ్లీ నాయకులు కొండా నాగేష్ అన్నారు. దేశంలోని అల్పాదాయ వర్గాలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందిండంలో భాగంగా.. ఉచిత చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయు ష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజనను అమలు చేస్తోందన్నారు. ఈ స్కీం ద్వారా ప్రభుత్వం ప్రజలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అంది స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోల్దాస్ రాము, జిల్లా ఆఫీసర్ చందు, స్వామి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పెద్దకొత్తపల్లి: మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాల్లో గురువారం ఉదయం 10 గంటలకు మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలని ఆయన కోరారు.

సర్పంచ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం

• పంచాయతీలకు నిదులు జమ చేయాలి

• డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా వంశీకృష్ణ

నవతెలంగాణ -అచ్చంపేట

బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం అయిందని, పంచాయతీలకు నిదులు వెంటనే జమ చేయాలని డీసీసీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా వంశీకృష్ణ అన్నారు. రాష్ట్రంలోని సర్పంచుల సమస్యలను, సర్పంచులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సర్పంచులు బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మా ట్లాడుతూ.. 15 వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీలకు కేటాయించాల్సిన నిధు లను కేసిఆర్ ప్రభుత్వం సర్పంచులకు తెలియకుండా నిధులను పక్కదారి పట్టించడం దొంగతనంగా భావించాలని అన్నారు. పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు అని భావించి అప్పట్లో దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గ్రామ సర్పంచులకు విశేష అధికారాలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం సర్పంచులను అవమాన పరిచారన్నారు. బిల్లులు చెల్లించలేక గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటపడి పోయిందని, గ్రామపంచాయతీలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘం జిల్లా కన్వీనర్ చత్రు నాయక్, సర్పంచులు కట్ట సరిత అనంతరెడ్డి, ఊర్మిల, సుజాత, మయూరిరాంప్రసాద్, దశరథం, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసయ్యయాదవ్, నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కాశన్నయాదవ్, అంతటిమల్లేష్, రాంప్రసాద్, హరిచంద్ర, మహబూబ్‌అలీ, రేణయ్య, అజయ్‌యాదవ్ పాల్గొన్నారు.



బ్యాంకు నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- అచ్చంపేట

విద్యార్థులలో ప్రాథమిక స్థాయి నుంచే ఆర్థిక క్రమశిక్షణ పెంపొందించడం కోసం, బ్యాంకులో రోజువారిగా జరిగే కార్యకలాపాలపై అవగాహన పెంపొందించడానికి బుధవారం ఉప్పునుంతలలలో ని ప్రభుత్వ పాఠశాలలో చిల్డ్రన్ బ్యాంకును విద్యార్థుల చేత నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, బాలమణి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ఇచ్చే డబ్బులలోనే మొత్తం కొనుక్కోకుండా కొంతపొదుపు చేసుకోవాలని చెప్పడంతో విద్యార్థులు ప్రతిరోజూ బ్యాంకులో జమ చేసుకుంటున్నారు. అవసరం ఉన్నప్పుడు విత్‌డ్రా చేసు కుంటున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నభోజనం అనంతరం బ్యాంకు నిర్వహణలో మేనేజర్‌గా భార్గవి, ఫీల్డ్ ఆఫీసర్‌గా ప్రజ్ఞ, అకౌంటెంట్‌గా తేజ్‌కుమార్, క్యాషియర్‌గా గౌతమ్, కానిస్టేబుల్‌గా వెంకటేష్ విద్యార్థులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతి విద్యార్థికి బ్యాంకు అకౌంట్ బుక్‌ను ఇచ్చి అందులో జమ, విత్ డ్రా వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ వివరాలను అకౌంట్ మేనేజర్ మొబైల్ యాప్‌లో విద్యార్థులు నమోదు చేస్తున్నారు. దీంతో విద్యార్థులకు బ్యాంకు సేవలపై అవగా హన కలుగుతుందని, పొదుపు అలవడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.



చిల్డ్రన్ బ్యాంకును నిర్వహిస్తున్న విద్యార్థులు

జేఎంజే స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. తారా సింగ్



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

విద్యార్థి మరణానికి కారణమైన జేఎంజే స్కూల్ యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థి కుటుంబానికి తక్షణమే రూ. 25 లక్షలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. తారాసింగ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రాములును కలిసివినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బల్మూర్ మండలం, పోలిశెట్టిపల్లి గ్రామ పరిధిలోని జేఎంజే పాఠశాలలో విద్యార్థి పదోతరగతి చదువుతున్న మాధవన్‌పల్లి గ్రామానికి చెందిన ఎం. ఆకాష్ పాఠశాలకు ఆలస్యంగా వచ్చాడని విద్యార్థిని మందలించి బయట వరండాలో నిలబెట్టడంతో విద్యార్థి మనస్థాపానికిగురై స్కూలు బయట ఊరేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. విద్యార్థి కుటుంబానికి తక్షణమే రూ.25 లక్షలు ఆర్థిక సాయం అందించాలని, అదేవిధంగా స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అనిల్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల, పురుగుల భారీ నుండి పంటను రక్షించుకోవాలి

• కేవీకే పాలెం విస్తరణ విభాగ శాస్త్రవేత్తలు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

తెగుళ్ల, పురుగుల భారీ నుంచి పంటను రక్షించుకోవాలని కేవీకే పాలెం విస్తరణ విభాగ శాస్త్రవేత్తలు డాక్టర్ రాజశేఖర్, ఆగ్రోమెట్ ఇన్‌చార్జ్ లావణ్య, జ్ఞానేశ్వర్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని అవంచలో కేవీకే పాలెం విస్తరణ విభాగ శాస్త్రవేత్త ఏఈవో సాయిరాంతోకలిసి మినీ కిట్ల రూపంలో ఉచితంగా పంపిణీ చేసిన మినుములు, కుసుమలు, ఆముదం పంటలను పరిశీలించారు. ప్రస్తుతం మినుము, ఆముదం పంటకు ఆశించిన పురుగులకు క్లోరోఫైరిపాస్ మందులను రైతులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీటిని సద్వినియోగం చేసుకొని తెగుళ్ల, పురుగుల భారీ నుండి పంటను రక్షించుకోవాలన్నారు. రైతులు శాస్త్రవేత్తలు లేదా వ్యవసాయ అధికారులను ఇచ్చే సలహాలు సూచనలను పాటించాలన్నారు. లావణ్య మాట్లాడుతూ.. వాతావరణానికి అనుగుణంగా పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, పవన్, శ్రీను, అంజనేయులు, రాము, వెంకటయ్య, రాఘవేందర్ ఉన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన నాగమల్లయ్య



మంత్రి నుంచి రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంటున్న నాగమల్లయ్య

నవతెలంగాణ - తిమ్మాజిపేట

బోరుబావిలో పడిన పిల్లలను రోబో సాయంతో రక్షించే అంశానికి రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించిన నాగమల్లయ్య అనే విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం మారేపల్లిలోని జిల్లాపరిషత్ ప్రభుత్వఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న నాగమల్లయ్య స్థానిక ఉపాధ్యాయుడు వెంకటాచారి సహకారంతో బోరుబావిలో పొరపాటున పిల్లలు పడితే ఎలా రక్షించాలి అనే అంశం తీసుకొని డిసెంబర్2న జిల్లాకేంద్రాల్లో జరిగిన జిల్లా విద్యావైజ్ఞానిక సదస్సులో ప్రదర్శించాడు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందాడు. దీంతో జిల్లా సెలక్షన్ కమిటీ రాష్ట్రస్థాయికి పంపించారు. ఈనెల 11న నిర్మల్ పట్టణంలో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక సదస్సు నిర్వహించగా ఇందులోను రోబో సాయంతో బోరుబాయి నుంచి పిల్లలను ఏ విధంగా రక్షించాలనే అంశాన్ని ప్రద ర్శించాడు. రాష్ట్రస్థాయిలో మూడోబహుమతి సాధించాడు. దేవాదాయ శాఖమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అక్కడ కలెక్టర్, విద్యాశాఖ అధికారి చేతులమీదుగా అవార్డు అందుకోవడంతోపాటు జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. జాతీయ స్థాయికి ఎంపికైన నాగమల్లయను, అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు వెంకటాచారి, యాదగిరి ప్రధానోపాధ్యాయుడు నారాయణ శెట్టిని స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థి తండ్రికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తెలకపల్లి

నిరుపేద కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి మరోసారి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మండ లానికి చెందిన షమీరుద్దీన్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి హైదరాబాద్ నాదర్గుల్లోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నారు. నిరుపేద కావడంతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి స్థానిక నాయకులు తీసుకురావడంతో స్పందించిన వారు వెంటనే విద్యార్థికి కళాశాల ఫీజుకోసం రూ. 50 వేలు ఆర్థిక సాయాన్ని తండ్రి సైపుద్దీన్‌కు బుధవారం సాయంత్రం అందజేసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదవాలనుకునే వారికి తమ ట్రస్టు ద్వారా చదివిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం హను మం తరావు, ఎంపీపీ కొమ్ము మధు, మండల అధ్యక్షుడు ఈదుల నరేంద ర్‌రెడ్డి, ఎంపీ టీసీ రమేష్, సత్యం, ప్రధాన కార్యదర్శి రమేష్, మాజీ ఎంపీటీసీ బంగారయ్య, నాయకులు సురేష్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న వీజేఆర్

నవతెలంగాణ- నర్వ

మండలపరిధిలోని పాతర్‌చెడులో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడికార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, బల హీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వర్కటం జగన్నాథ్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఆహ్వానాన్ని మన్నించి ఇరుముడి కార్యక్రమానికి వచ్చి పూజలో పాల్గొన్నందుకు అయ్యప్ప స్వాములు వీజేఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామ పెద్దలు, యువకులు, మహిలలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా వెంచర్లు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు



నవతెలంగాణ -ధరూర్

మండలంలోని నెట్టెంపాడు పంచాయతీ పరిధిలోని ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరు వైపులా అధికారిక పార్టీకి చెందిన కొందరు నాయకులు ఎలాంటి అనుమ తులు లేకుం డా అక్ర మంగా నిర్మించుకున్న వెంచర్లు, కిరాణ దుకాణ సముదా యాలు వేసుకు న్నారని, వీటిపై విచారణ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వాటిని తొలగిం చాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, కమిటీ నాయకులు పంచాయతీ కార్యదర్శి గురునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాటసమితి నాయకులు ఎల్లప్ప, గ్రామ అధ్యక్షుడు గుడిసె శివన్న, రమేష్, నాగేష్, మల్లేష్, దేవన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత కంటి వెలుగుపై అవగాహన



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమానికి పట్టణంలోని అంజనా గార్డెన్‌లో బుధవారం అవగాహన సదస్సు కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కే.వనజ ఆంజనేయులుగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వైద్యశాఖఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు అవగాహన సందర్భంగా జెడ్పీచైర్ పర్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెండోవిడత కంటి వెలుగును జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరి కంటి చూపు బాగుండాలని దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ చేపట్టిన గొప్ప కార్యక్రమం అని అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమంపై జిల్లాలో సుమారుగా 4లక్షల మందికి ఈసారి కంటిపరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాయాంక్‌మిట్టల్, పద్మజరాణి, ఆర్డీవో రామచంద్రనాయక్, గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సునీత, మున్సిపల్ చైర్‌పర్సన్, కోస్గి మున్సిపల్ చైర్ పర్సన్, జెడ్పీటీసీ అంజలిరాములుముదిరాజ్, డీఎంఅండ హెచ్‌వో డాక్టర్ రామ్ మోహన్‌రావు, డిప్యూటీడీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ శైలజ, మండల అధ్యక్షుడు వేపూరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ -ఊట్కూర్

నేడు మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు మండల సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కాళ్లప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతిని ధులు, అన్నిశాఖాధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

బాధితకుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ -ధరూర్

మండలం పరిధిలోని చెన్నరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల చిన్న వెంకటన్న ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం విషయం తెలుసుకొని సర్పంచ్ శ్రీమతి బండ్లజ్యోతి వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కేటీఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకు మార్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవ తెలంగాణ -ఊట్కూర్

విద్యార్థులకు నాణ్యతగల విద్య బోధనలు చేయాలని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధనలో చెప్పాలని జిల్లా విద్యాధికారి గోవిందరా జులు అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీపీఎస్ పాఠశాలకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించా లన్నారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని రిజిస్టర్లు పరిశీలించారు. ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పరీక్షలు రాయించారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలు పెంచాలని జిల్లా వి ద్యాధికారి గోవిందరాజులు అన్నారు. బుధవారం మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన రివ్యూ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టరియల్ అధికారి శ్రీనివాస్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం, ఎంఈవో వెంకటయ్య, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

నవతెలంగాణ -గట్టు

పాఠశాల విడిచిన తర్వాత ఆడుకుంటున్న విద్యార్థి విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని చోటుచేసుకుంది. తుమ్మలచెరువు గ్రామానికి చెందిన గీతా రవికి దంపతులు ఒక కొడుకు కూతురు ఉన్నారు. పాఠశాల విడిచిన తర్వాత సాయంత్రం రోజులాగే ఆడుకుంటుండగా పక్కనే ఉన్న లెవెన్ కేవీవైరు చేతికి తగలడంతో అక్కడక్కడ బాలిక (8) సంవత్సరాలు మృతి చెందింది. ఇక్కడ ఉన్నవారు గ్రహించి విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారు. వచ్చి చూసేసరికి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలియజేశారు.

పేదింటి ఆడ పిల్లలకు అండగా కల్యాణలక్ష్మి

నవ తెలంగాణ- వంగూరు

పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి చెక్కు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండలంలోని 27 పంచాయతీలకుగాను 39మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల వారికీ అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఎవరూ బాల్యవివాహాలు చేయకూడదని, యువతి, యువకులను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమమ్మ, వైస్‌ఎంపీపీ సంధ్యారాణి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు హమీద్, సర్పంచ్ అక్కిలావణ్య, గణేష్‌రావు, కేటీఆర్‌సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్, రాజారంగారావు, హరినాథ్, ఆర్డీవోరాజేష్‌కుమార్, తాసిల్దార్ రాజునాయక్, ఎంపీడీవో పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం : ఎమ్మెల్యే

మాగనూర్ : ఆరోగ్యమే మహా భాగ్యమని ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, వనజ ఆంజనేయులు గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ వనజ ఆంజనేయులు, ఆర్డీఓ రామచందర్ అధికారులు, సర్పంచులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు "ఆటోమెటిక్ రైల్వే గేట్ సిస్టం"

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

2023 సంవత్సరపు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక, ఇన్‌స్పైర్ మానక్ ప్రదర్శనలో రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిచే మహబూబ్‌నగర్ డ్యెట్ విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారని విదార్థుల వంట ఎస్కార్ట్ , గైడ్‌గా వెంట వెళ్లిన డ్యెట్ కళాశాల సూపరింటెండెంట్ కే. రామకష్ణా రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈ నెల 9 నుంచి 11 వరకు జరిగే 50వ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక, ఇన్‌స్పైర్‌మానక్ ప్రదర్శన -2023లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ డ్యెట్‌శిక్షణ సంస్థ తరపున "ట్రాన్స్పోర్ట్ ఇన్నోవేషన్ థీమ్"లో రైల్వే గేట్ వద్ద రైల్ వచ్చునప్పుడు ప్రమాదాల నివారణకు "ఆటోమెటిక్ రైల్వే గేట్ సిస్టం" సెన్సార్ ద్వారా ఆటోమేటిక్‌గా గేట్ మూసుకొని రైల్ వెళ్లిన తర్వాత తిరిగి అదే తెరుచుకునే విధానం ద్వారా ప్రమాదాలను నివారించే పద్ధతిని రాష్ట్రస్థాయి ప్రదర్శనలోని థీమ్‌కు విశేష ఆధరణ లభించడమేకాక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిచే విద్యార్థులు కుమారి, లావణ్య, రేణుక, వెంకటేష్‌లు ప్రశంసలను పొందారని తెలిపారు.

వడ్డెర ఓబన్న విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా

- జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవతెలంగాణ -గట్టు

మండలంలోని బస్టాండ్ ఆవరణలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతి నిర్వహించారు. జయంతి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేకి వడ్డెర సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికి అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల కులాలు, ప్రజలకు ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషిచేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్‌ని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం సాధించే సమయంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడిగా ఉండి సమరయోధులు వడ్డెర ఓబన్న పోరాటంచేసి తమప్రాణాలను అర్పించారని కొనియాడారు. వడ్డెర సంఘం కమిటీ హాల్‌ని ర్మాణానికి ప్రత్యేకంగా తన నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆ సంఘం సభ్యులు కోరగా దానికి ఎమ్మెల్యే వెంటనే స్పందించి త్వరలోనే విగ్రహం ఏర్పాటుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

ప్రస్తుతం టెక్నాలజీతో కాలం పరిగెత్తున సమయంలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పూర్వ వైభోగం వచ్చే విధంగా అన్నికులాలను గౌరవిస్తూ వారి కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా అన్నివిధాలుగా తెలంగాణ ప్రభుత్వం సహాయశక్తులను అందజేస్తూ అన్నివర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, జెడ్పీటీసీ బాసుశ్యామల, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేష్, కౌన్సిలర్ వడ్డే కృష్ణ, సర్పంచ్ ధనలక్ష్మి, మండల అధ్యక్షుడు రామ కృష్ణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బజారిరాము, హన్మంతురెడ్డి, రామకృష్ణ నాయుడు, వెంకటేష్, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ ఎంవీ రమణ

నవతెలంగాణ- ధరూర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ప్రజల్లోకి విస్తృత ప్రచారం చేసి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సమావేశం పరంజ్యోతి అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల్లో మతోన్మాదాన్ని పెంచడం ద్వారా లబ్ధిపొందాలని చూస్తోందని అందుకే ప్రజల మధ్య చిచ్చుపెడుతూ గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇచ్చినహామీలు నెరవేర్చకుండా ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెబుతున్నారని, రైతుల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూం ఇండ్లు పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో ముందడుగు వేయడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని పండుగ వస్తున్నా పేదలకు రేషన్ బియ్యం నేటికీ ఇవ్వకపోవడం సరికాదని వెంటనే బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి మాట్లాడుతూ.. జిల్లాలో ధరణిపోర్టల్‌తో ఉన్న భూ సమస్యల వెం టనే పరిష్కరించాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం దరఖాస్తులు చేసుకున్న పేదలందరికీ స్థలాలు చూపించి ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, జి. రాజు, ఏ పరంజ్యోతి, వీవీ నరసింహ, జీకే ఈదన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ ఎంవీ రమణ

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవ తెలంగాణ- అలంపూర్

మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం 2007-2008 సంవత్సరంలో పదోతరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు విద్యార్థి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పూర్వవిద్యార్థులకు భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడంతో విద్యార్థులలో స్నేహపూర్వక బంధాలు కొనసాగేందుకు దోహదపడతాయన్నారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం సంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కంబయ్య, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, చంద్రశేఖర్, రామకృష్ణ, దస్తగిరి రావు, సురేష్ బాబు, నాగేందర్ రావు, సదామహేశ్వరి, చంద్రశేఖర రావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి టబ్బులో పడి చిన్నారి మృతి

కల్వకుర్తి: మండల పరిధిలోని మార్చాలలో మంగళవారం సాయంత్రం నీటి టబ్బులో పడి ఏడాదిన్నర చిన్నారి మృతిచెందిన హృదయపూర్వకమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శివ, రేవతికి జన్మించిన చిన్నారి బావ్యశ్రీ మంగళవారం సాయంత్రం ఇంటి ఎదుట ఉన్న నీటి టబ్బు వద్ద ఆడుకుం టుండగా ఒక్కసారిగా టబ్బులో బోల్తాపడింది. కుటుంబ సభ్యులు ఇంట్లో నే ఉన్నారు. చిన్నారి నీటిలో పడ్డ విషయం గుర్తించలేకపోయారు. కొద్దిసేపటికి వచ్చి చూసేసరికి చిన్నారి నీటిలో మునిగి మృతి చెందింది. దీంతో వారి కుటుంబంలో ఒక్కసారిగా రోదనలు మిన్నంటాయి.

మండలంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



మరికల్ : మండలంలో బుధవారం బీఆర్ఎస్ నూతన జెండా ఆవిష్కరణ, బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథులుగా హాజరై ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో బీఆర్ఎస్‌గా అవతరించిన తర్వాత మొట్ట మొదటి జెండా ఆవిష్కరణ మండలంలో నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. మండల అధ్యక్షులు, లంబాడి తిరుపతయ్య పట్టణ అధ్యక్షుడు ఎస్ చంద్రశేఖర్, కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, ఎన్నో అభివృద్ధి పనులు మరికల్ గ్రామా నికి చేయడం జరిగిందని వారు గుర్తుచేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సురేఖ, జిల్లా నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ గోవర్ధన్, కో -ఆప్షన్ మెంబర్ మతీన్, వైస్ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ సుజాతశ్రీనివాసులు, ఎంపీటీసీగోపాల్, మండల అధ్యక్షుడు లంబాడి తిరుపతయ్య, పట్టణ అధ్యక్షుడు ఎస్ చంద్రశేఖర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండారెడ్డి, రామస్వామి, రాకొండ ఉపసర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, మల్లేష్, ఆంజనేయులు, వివిధ గ్రామాలను ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, వార్డ్‌మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న ఎంపీ రాములు

- పలు అభివృద్ధి పనులు పరిశీలన

నవ తెలంగాణ- అలంపూర్

జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలను బుధవారం ఎంపీ రాములు దర్శించుకున్నారు. అనంతరం ప్రసాద్ పథకం ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని, ఏప్రిల్‌లోపు పూర్తిచేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. అర్కియాజికల్ డిపార్ట్‌మెంట్ వారు దేవాలయాల ప్రాంగణంలో చేస్తున్న పనులను పరిశీలించి నాణ్యతతో చేయాలని ఆదేశించారు. అలంపూర్ కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కలెక్టర్, డీఈవోతో పాఠశాలకు వెళ్లేలో సీసీ రోడ్డు, వేదిక దగ్గర సీసీ బెడ్డు వేయడానికి ఇంజనీర్ తో ఎస్టిమేట్ వేయించాలని సూచించారు. అందుకు కావాలసిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కేజీబీవీ ప్రాంగణంలో 2 ఐమాక్స్ లైట్లును ఏర్పాటు చేసేందుకు ఎంపీ నిధుల నుంచి బడ్జెట్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ము న్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్, ఆలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, అలంపూర్ పట్టణ అధ్యక్షుడు వెంకటరామయ్యశెట్టి, కో-ఆప్షన్ సభ్యుడు అల్లబకస్, నాయకులు మద్దిలేటి, దేవరాజు, వెంకటస్వామి, మోహన్, ఆలయ ధర్మకర్త హరిబాబు పాల్గొన్నారు.



చిత్తనూర్ ఇథనైల్ కంపెనీని ఎత్తి వేయాలి

- పౌరహక్కుల సంఘం

నవ తెలంగాణ -మరికల్

మండలంలోని చిత్తనూర్ శివారులో స్థాపించిన ఇథనైల్ కంపెనితో నాలుగు గ్రామాల రైతుల జీవనాధారం దెబ్బతింటుందని పౌరహక్కుల సంఘం నాయకులు బుధవారం చిత్తనూరులో కమిటీలు వేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ.. 500 ఎకరాల వ్యవసాయభూమి కంపెనీ ఆక్రమించుకున్నదని అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ పరిసర గ్రామాల రైతులు పోరాడుతున్న ఘటనపై పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉమ్మడిజిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిత్తనూర్, ఎక్లాస్‌పూర్, ప్రజలను కలిసి నిజనిర్ధారణ చేశారు. ఇథనైల్ కంపెనీని రైతులు వ్యతిరేకిస్తున్నట్లుగా మా అధ్యయనంలో నిర్ధారణఅయిందని, దీనికి వ్యతి రేకంగా గతసంవత్సర కాలంగా, 4 గ్రామాల ప్రజలు ఉద్యమిస్తున్నారు. భూములు కోల్పోయి ఆందోళన, ఆవేదన చెందుతున్నారు. ఈ కంపెనీ నిర్మాణంకోసం గత 25 సంవత్సరాల నుండి మోసపూరితంగా సేకరణ చేశారు. ఇందులో 405 ఎకరాలు జనార్ధన్ దగ్గర కొని 500 ఎకరాలుగా విస్తరించిందని అన్నారు. ఈ కంపెనీ విషతుల్యమైన వాయువులను, వ్యర్థాలను వెదజల్లుతుందని, ఈ కంపెనీ వదిలిపెట్టే వ్యర్థరసాయనాలు, భూములను, చెరువులను, పంటలను, భూగర్భ జలాలని కలుషితం చేస్తుందన్నారు. దీంతో ప్రాణాంతక రోగాలు వ్యాప్తి చెందుతాయన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ అదికారులుగాని, ప్రజాప్రతినిధులు గ్రామాన్ని సందర్శించి రైతుల ఇబ్బందులు తెలుసుకొనే ప్రయత్నం జరగలేద న్నారు. ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, అధ్యక్షుడు, పౌర హక్కుల సంఘం నారాయణరావు, మాదన కుమారస్వామి, సహాయ కార్యదర్శి, పౌరహక్కుల సంఘం తెలంగాణ తిరుమలయ్య, సహాయ కార్యదర్శి సుభాన్, అధ్యక్షుడు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పౌర హక్కుల సంఘం బాలయ్య, ప్రధాన కార్యదర్శి, మహాదేవ్, లక్ష్మినారాయణ, ఉమా శంకర్, వ్యతిరేక పోరాట కమిటీ మనివర్ధన్, మురళి, చిత్తనూర్ రైతు మండలి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- అడిషనల్ కలెక్టర్



గ్రామస్తులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ- అలంపూర్

మనఊరు-మనబడి ద్వారా మండల పరిధిలోని క్యాతూరు గ్రామ పాఠశాలలో నిర్వహిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన డబల్‌బెడ్రూంలను పరిశీలించి 20లోపు గదులకు రంగులు వేయించాలని, విద్యుత్, నీటిసౌకర్యం వంటి పనులను పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: డీఎస్పీ

నవతెలంగాణ- ధరూర్

విద్యార్థులు యువకులు చదువుతోపాటు వివిధ క్రీడల్లో రాణించాలని గద్వాల డీఎస్పీ రంగస్వామి అన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ పైరేడ్ గ్రౌండ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి క్రీడా పోటీలను ఎస్పీ జే రంజన్ రతన్ కుమార్, డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుఉద్దేశించి డీఎస్పీ రంగస్వామి మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడలతో శారీరక పట్టుత్వం పెరిగి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రీడలలో గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు. యువకుల్లో చైతన్యం కోసం స్వామి వివేకానంద ఇంతగా కృషి చేశారన్నారు. స్వామి వివేకానంద బోధనలు యువకులు అనుసరించి దేశ అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని సూచించారు. ఏఆర్డీ ఎస్పీ ఇమ్మానుయేల్, చంద్రకాంత్ ఆర్ఐ ఆర్గానిస్డ్, సీఐ చంద్ర శేఖర్, సీఐ శివశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని మండలంలోని బురెడ్డిపల్లిలో బుధవారం సీఎం సహాయనిధినుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులు శ్రీనివాస్‌రెడ్డి రూ. 60 వేలు, తిమ్మప్పకు రూ. 18వేలు చికిత్సనిమిత్తం ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కేటీఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి గౌనికృష్ణకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాల ప్రవేశానికి దరఖాస్తులు

నవతెలంగాణ- ధరూర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రవేశానికి 2023- 2024 సంవత్సరానికి దరఖాస్తు ప్రక్రియ ఆన్లైన్‌లో అర్హులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వాల్‌పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2023 -2024 విద్యా సంవత్సరానికిగాను దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి ఆఖరి తేదీ 05-02-2023 మరియు పరీక్షతేదీ 05-03-2023 ఉంటుందని, 2022 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసినవారు, 2023 ప్రస్తుత ఇంటర్మీడియట్ ద్వితీయా సంవత్సరం చదువు తున్న మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులుగా పేర్కొనడం జరిగిందన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీవోఎస్ రఘు, టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ లక్ష్మి నారాయణ ఉన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

నవతెలంగాణ- అలంపూర్

ఈ నెల 18 నుండి 22 వరకు బెంగళూరు నగరంలో నిర్వహించనున్న సీఐటీయూ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మండలంలో సీఐటీయూ జెండాను బుధవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఏమెలమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 4కోడ్లుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాలలో కార్మికుల హక్కులను కార్పొరేట్లకు కట్టబెట్టిందని, 8గంటల పని విధానాన్ని 12గంటలకు మార్చిందని, సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపం చీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు సీఐటీయూ కార్మికుల ఐక్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి కె.నాగరాజు, అంగన్వాడీలు నర్మద, లక్ష్మి కాంతమ్మ లక్ష్మి, ఆశావర్కర్లు బి.పద్మావతి, నాగేశ్వరమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు నాగవేని, మసూంబీ, గోకారి, మద్దిలేటి, రాజు, ఎసన్న, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

అచ్చంపేట రూరల్ : పాత్రికేయులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్. జిల్లా ఉపాధ్యక్షులు మాధవరెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని లింగాల మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ లింగాల మండల అధ్యక్షులు ఎం శ్రీనివాస్ యాదవ్. నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు వెంకటస్వామి. సీనియర్ జర్నలిస్టులు వెంకటస్వామి. శేఖర్. రఘుపతి రాథోడ్. శివాజీ. గుడి శ్రీనివాసులు. దేవేందర్. మన్సూర్. అరుణ్ కుమార్. రూప్లా నాయక్. తదితరులు పాల్గొన్నారు.

నేడు పంచాయతీ కార్యదర్శుల శిక్షణ

అచ్చంపేట రూరల్ : అచ్చంపేటలోని మండల పరిషత్ కార్యాలయపు సమావేశపు గదిలో గురువారం 11 గంటలకు నిర్వహించే జీపిడిపి శిక్షణా కార్యక్రమానికి అచ్చంపేట డివిజన్ పరిధిలోని అందరు మండల పరిషత్తు అభివద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరవ్వాలని డివిజినల్ పంచాయతీ అధికారి కే. వెంకటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథగా జిల్లా పంచాయతీ అధికారి హాజరవుతున్నారని తెలిపారు.

అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- మక్తల్

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీను ఎన్నుకు న్నట్లు అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు పోస్ట్ నరసింహులు అన్నారు. బుధవారం చిట్యాల గ్రామ నూతన అంబేద్కర్ యువజన సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఆంజ నేయులు, ప్రధాన కార్యదర్శిగా కే వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా బుజ్జప్ప, నామాలి నర్సింహులు, ఓబులేష్, పెద్దకురుమన్న, సహాయ కార్యదర్శిగా నరసింహులు, ఆటో అంజి, నాగప్ప, ఆంజనేయులు, గోకరప్ప, కో-శాధికారిగా మోహన్, కార్యవర్గ సభ్యుడిగా హనుమంతు, బొంబాయి కురుమప్ప, కురుమప్ప, పసుల తిమ్మప్ప, అంజి, వెంకటప్ప, పట్నం నర్సింహులులను ఎన్నుకున్నారు.

